**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.23-03-2018.**

# <u>వరకట్నం వేదింపుల కేసులో నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో 2012వ సంవత్సరంలో **క్రైం.నెం.448/2012 సెక్షన్ 304(బి), 498(ఎ) ఐ.పి.సి మరియు 3,4 ఆఫ్ డౌరీప్రోబేషన్ యాక్ట్** కేసులో నిందితులైన పాయకాపురానికి చెందిన 1) మున్నంగి సంజీవ రెడ్డి(36), 2) మున్నంగి రమణమ్మ(78)లకు ఈ రోజు అనగా ది.23.03.2018న మహిళా సెషన్స్ జడ్జి గారు నిందితులకు ఒకొక్కరికి 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, పాయకాపురంలో నివాసం ఉండే మున్నంగి సంజీవ రెడ్డికి మరియు పద్మకు పెద్దల సమక్షంలో 2006లో వివాహం జరిగినది వివాహ సమయంలో పసుపు కుంకుమ క్రింద రూ.50 వేలు కట్నం ఇవ్వడం జరిగింది. వీరి ఇద్దరికి ఇద్దరు మగపిల్లలు సంతానం, పెళ్ళి అయిన తరువాత కొద్దిరోజులు పద్మను బాగానే చూచుకుని ఆ తరువాత నుండి తన ఇంటి నుండి వ్యాపార నిమిత్తం రూ.50 వేలు తీసుకురమ్మన్ని రెండవ కాన్పుకు వెళ్ళిన సమయంలో వేరే అమ్మాయితో అక్రమ సంబందం పెట్టుకుని పద్మను కాపురానికి తీసుకుని రాకుండా ఉండగా పద్మ తల్లి వెళ్ళి రమణమ్మను అడగగా ఆమె రూ.50 వేలు అదనపు కట్నం తీసుకుని వస్తేనే మా అబ్బాయితో మీ అమ్మాయి కాపురం చేస్తుంది లేకపోతే వేరే పెళ్ళిచేస్తామని చెప్పగా పెద్దల సమక్షంలో రాజీకుదిర్చి రూ.30 వేలు ఇచ్చి 2012 మే నెలలో పాయకాపురం శాంతి నగర్‌లో కాపురం పెట్టగా సంజీవ రెడ్డి కొంత కాలం బాగానే చూచుకుని కొన్ని రోజులకు తన తల్లి సహాకారంతో పద్మను శారీరంకగా, మానశికంగా వేదిస్తూ ఇంకా తన ఇంటి నుండి అదనపు కట్నం తీసుకుని రమ్మని వేధించడం జరిగింది. ఈ క్రమంలో పద్మ సంజీవ రెడ్డి పెట్టే బాదలు బరించలేక ది.15.07.2012న విషంతీసుకుని మరణించడం జరిగింది. అంతట పద్మ తల్లి అయిన అనుపూల శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యన్నారాయణరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) మున్నంగి సంజీవ రెడ్డి(36), 2) మున్నంగి రమణమ్మ(78)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 16 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.23.03.2018న నిందితులకు ఒకొక్కరికి 7సం॥ జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధించడం జరిగింది.

---xx---